డబుల్ ఇళ్లకు మోక్షమెప్పుడో?

- మెండోరాలో 2017లో 60 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ఇంకా పూర్తి కాని వైనం
- నాసిరకంగా పనులు





మెండోరాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు

బాల్కొండ: మెండోరాలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు ముందకు సాగడం లేదు. మెండోరా మండల కేంద్రంలో 60 ఇళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.3.77 కోట్ల నిధులను మంజూరు చేసింది. 2017లో అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి సాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఇప్పటికి ఒక్కరికి కూడా పంపిణీ చేయలేదు. మరోవైపు నిర్మాణ పనులు నాసిరకంగా చేపడుతున్నారు. కొన్ని ఇళ్లలో లోపల గోడలను నిర్మించలేదు. మరి కొన్నింటిలో ప్లాస్టరింగ్ చేపట్టలేదు. కిటికీలు, తలపులు పెట్టలేదు. కానీ బయట చుట్టురుగా ప్లాస్టరింగ్ చేసి వదిలేశారు. గోడలకు ఇప్పుడు పగుళ్లు వస్తున్నాయి. విద్యుత్ పైపులు విరిగిపోయి దర్శనం ఇస్తున్నాయి. మొత్తం 60 ఇళ్లలో ఎనిమిది మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయి. వీటికి ఇంకా రంగులు వేయాల్సి ఉంది. మిగతావి అసంపూర్తిగా ఉన్నాయి. వాటి పనులు ముందుకు సాగడం లేదు. పూర్తయిన ఇళ్ల పంపిణీ జరగడం లేదు. అసలు పనులు చేపడుతారో లేదో కూడా సంబంధిత అధికారులే తెలియని దుస్థితి ఉంది. అధికారులు స్పందించి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, అర్హులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగులందరికీ వాహనాలు అందించాలి

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



దివ్యాంగులకు స్కూటీలు, ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: బాల్కొండ నియోజకవర్గంలో వాహనాలు లేని దివ్యాంగులు చాలా మంది ఉన్నారని, ప్రభుత్వం అర్హులందరికీ వాహనాలు అందించాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగులకు ప్రభుత్వం సమకూర్చిన ఉచిత వాహనాలను వేల్పూర్‌లోని రైతు వేదిక ఆవరణలో మంగళవారం ప్రశాంత్‌రెడ్డి అందజేశారు. నలుగురికి మెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, రెండు బ్యాటరీ ఆపరేటర్ వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకా అనేమంది అర్హులైన వికలాంగులు వాహనాల కోసం ఎదురు చూస్తున్నారని, వారందరికీ వాహనాలు వచ్చేలా త్వరలో మంత్రిని కలిసి విన్నవించనున్నట్లు చెప్పారు. వికలాంగులు తమకు అందిన వాహనాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు డ్యూటీ చీరలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ భీమ్‌గల్ ప్రాజెక్టు పరిధిలో 47 మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమ జమున, వైస్ ఎంపీపీ బోజపల్లి సురేశ్, జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో కమలాకర్, సీడీపీవో సుధారాణి, ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, నాయకులు సామ మహిపాల్, ఏనుగు గంగారెడ్డి, దొల్ల రాజేశ్వర్, సొడ రమేశ్, తీగెల రాధామోహన్, నాగధర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: బాల్కొండ మండలానికి చెందిన పలువురు బాధితులను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. కన్న పోశెట్టి కాలు విరగడంతో ఆయనను, వేంపల్లి చిన్న బాల రాజేశ్వర్ అత్తయ్య మరణించగా ఆయనను, అనారోగ్యంతో బాధపడుతున్న ఇత్వార్‌పేట్‌కు చెందిన సంతకుల జువ్వన్నను పరామర్శించారు. అలాగే మెండోరా మండల బీఆర్ఎస్ మైనార్టీ విభాగం బీఆర్ఎస్ అధ్యక్షుడు అక్తర్ తల్లి మరణించగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

క్లుప్తంగా

నిబంధనలు పాటించాలి



ఆర్మూర్‌టౌన్: రోడ్డు భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్డీవో వినోద్‌కుమార్ అన్నారు. ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు–2024 బ్యానర్లు, గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడుపొద్దన్నారు. ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ఎంవీఐ వెంకటస్వామి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఎంవీఐ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): ప్రతి ఒక్కరూ కల్తీ లేని పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య చైతన్య వేదిక స్వచ్ఛంద సంస్థ ఆర్మూర్ డివిజన్ కన్వీనర్ జక్కుల మోహన్ అన్నారు. ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ పీహెచ్‌సీలో మంగళవారం ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైద్యాధికారిణి మానస ఆవిష్కరించారు. వైద్యురాలు యాస్మిన్, సూపర్‌వైజర్ రవి, స్టాఫ్ నర్స్ కల్పన, ఫార్మాసిస్ట్ లక్ష్మణ్, ఎంఎల్‌హెచ్‌పీ జానీ, ఆరోగ్య కార్యకర్తలు ఎస్తేరు రాణి, సుల్తానా, విజయ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బషీర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి బాధితుడికి రూ.10 వేల ఆర్థికసాయం చేశారు. పార్టీ నాయకులు బాధితుడికి మంగళవారం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ముస్కు ముత్తెన్న, సుభాష్, పోల ప్రవీణ్, రవి, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెర్కిట్(ఆర్మూర్): బదిలీపై వెళ్లిన ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కమల, ఉపాధ్యాయులు సదానందం, భాను ప్రకాశ్‌ను పాఠశాలలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమానికి ఎంఈవో రాజగంగారం ముఖ్య అతిథిగా హాజరుకాగా, బీఆర్ఎస్ నాయకులు రాజు, ఎస్ఎంసీ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు జగదీశ్వర్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, లింబాద్రి, మాలతి, వీణ, కవిత పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

బాల్కొండ: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు చైర్మన్ శోభ అన్నారు. ముప్కాల్ మండలం రెంజర్లలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచీ కార్యాలయాన్ని మంగళవారం నూతన భవనంలోకి మార్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శోభ మాట్లాడుతూ.. బ్యాంకును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రామారావు, ఏపీఎం ప్రసాద్‌రావు, బ్యాంకు మేనేజర్లు సందీప్‌సింగ్, హన్మాండ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

వేల్పూర్: పీఆర్టీయూ డైరీని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పీఆర్టీయూ డైరీని మండల అధ్యక్షుడు అంకం నరేశ్, ప్రధాన కార్యదర్శి బోడ దేవానందం బహూకరించారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాంతయ్య, హరిచరణ్, నర్సింహారావు, ఉపాధ్యక్షులు రాజేందర్‌గౌడ్, రవీందర్, విజయ్‌కుమార్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు శైలజ, కార్యదర్శి అంజలి పాల్గొన్నారు.

విగ్రహాలకు రంగులు

వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాల ఆవరణలోని సరస్వతీమాత, స్వామి వివేకానంద విగ్రహాలకు ఎస్సెమ్సీ మాజీ చైర్మన్ బక్కయ్యగారి రాజేశ్వర్ మంగళవారం రంగులు వేయించినట్లు హెచ్‌ఎం హరిచరణ్ తెలిపారు. రాజేశ్వర్ తన సొంత ఖర్చుతో రెండు విగ్రహాలకు రంగులు వేయించారన్నారు. దాతకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తబాక్స్‌ల ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

భీమ్‌గల్ : మండలంలోని బాబాపూర్‌లో విద్యుత్‌బాక్సులు ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికతో సోమవారం నాడు 'సాక్షి' లో ప్రచురితమైన కథనానికి ఎంపీటీసీ సుర్జీల్ స్పందించారు. పాత వాటిని తొలగింపజేసి తన సొంత డబ్బులతో కొత్తవి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

వాడివేడిగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ ప్రభాకర్, అధికారులు



నిరసన తెలుపుతున్న మెట్‌పల్లి సర్పంచ్ చిన్‌రెడ్డి

- బిల్లులు రాలేదని మెట్‌పల్లి సర్పంచ్ నిరసన
- మొరం అక్రమ వ్యాపారంపై ఎంపీపీ ఆగ్రహం

మాక్లూర్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడివేడిగా సాగింది. ఎంపీపీ మాస్త ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా, ఒక దశలో కోరం లేక వాయిదా పడుతుందని భావించారు. 10.30గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశంలో మాక్లూర్ ఎంపీటీసీ–2 మీరాబాయి హాజరుకావడంతో చివరిక్షణంలో మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైంది. 14 మంది ఎంపీటీసీలకుగాను ఐదుగురు, 30 మంది సర్పంచులకుగాను 11 మంది మాత్రమే హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్‌కు చెందిన మెట్‌పల్లి సర్పంచ్ చిన్‌రెడ్డి అలియాస్ (కుంటోల్ల చిన్నసాయిలు) ఎంపీపీ మాస్త ప్రభాకర్‌పై మండి పడ్డారు. తాను చేసిన అభివృద్ధి పనులకు ఇంతవరకు బిల్లులు రాకపోవడానికి కారణం ఎంపీపీ అని నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో క్రాంతి ఇతర సర్పంచులు ఎంత చెప్పినా సర్పంచ్ వినలేదు. శ్మశానవాటికలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, దానికి సంబంధించి పీఆర్ ఏఈతో చెప్పి బిల్లులు వెంటనే ఇప్పిస్తానని తనకు ఎంపీపీ మాస్త ప్రభాకర్ మాయమాటలు చెప్పి మూడేళ్లు గడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశాడు. రూ.4.50 లక్షల బిల్లులు ఆగిపోయాయని, వడ్డీలు కట్టలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.

గ్రామంలో చేపట్టిన మరికొన్ని అభివృద్ధి పనుల బిల్లులు కూడా ఆగిపోవడంతో అప్పుల వాళ్ల బాధ తట్టుకోలేక ఇల్లు విడిచిపోయి నెల రోజులైందన్నారు. చివరకు ఎంపీపీ మాస్త ప్రభాకర్ బిల్లులు ఇప్పించే బాధ్యత తనదంటూ చెప్పి శాంతింపజేశాడు. మాదాపూర్ గుట్ట నుంచి మొరం తరలిపోవడానికి అసలు కారకులు అధికారులేనని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్, పోలీసులు మామూళ్లు తీసుకొని ఆ నిందను మరొకరిపై వేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి ఇలా జరిగితే సహించేది లేదన్నారు. చివరి సమావేశం కావడంతో సభ్యులను సన్మానించారు. ఎంపీడీవో జె క్రాంతి, తహసీల్దార్ షబ్బీర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి గంగారాం, వైస్‌ఎంపీపీ సుక్కి సుజాత ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



నవీపేట : మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీ, నవీపేటలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలను డీఈవో దుర్గా ప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్లతోపాటు ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు బోధనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారిణి రమా తదితరులున్నారు.

కొండగట్టుపై ఎమ్మెల్యే పూజలు



కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎన్నికల సమయంలో ఆయన కొండపై ముడుపు కట్టారు. తన కోరిక నెరవేరడంతో ముడుపు మొక్కు చెల్లించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్చకులు ఆయన గోత్రానామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించి ప్రసాదం అందించారు. ఏఈవో బుద్ధి శ్రీనివాస్, అధికారులు లక్ష్మీరాజం, సంపత్ ఉన్నారు.

రక్తదాన శిబిరం



బోధన్: శివసేన పార్టీ వ్యవస్థాపకులు, హిందూ హృదయ సామ్రాట్ బాల సాహెబ్‌ఠాక్రే, స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శివసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. బాల సాహెబ్, సుభాష్‌చంద్రబోస్, భారత మాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 70 మంది యువకులు రక్తదానం చేశారు. శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసులేటి గోపికిషన్, పట్టణ అధ్యక్షుడు ఏనుగు ప్రీతంగౌడ్, ప్రధాన కార్యదర్శి కిరణ్, నాయకులు పాండవుల భూమయ్య, శ్రీకాంత్, బీవీఎస్ నాయకులు లోకేశ్, లింగం, శ్రీను పాల్గొన్నారు. శక్కర్‌నగర్‌లోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఏఐఎస్‌బీ(ఆలిండియా స్టూడెంట్ బ్లాక్) ఆధ్వర్యంలో చంద్రబోస్ జయంతిని నిర్వహించారు.

26న నూతన భవనం ప్రారంభం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న స్వేరోస్ ప్రతినిధులు

బోధన్: సాలూర మండల కేంద్రంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ నిర్మించిన అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం (లైబ్రరీ) నూతన భవనాన్ని ఈ నెల 26న స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ వ్యవస్థాపకులు, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు విజ్ఞాన కేంద్రం ఎదుట ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలిగోట్ సాయన్న, జిల్లా అధ్యక్షుడు అవినాష్,సహాయ కార్యదర్శి జైపాల్, ప్రతినిధి రాజేష్, సేఫ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు లింబూరి లక్ష్మణ్ మంగళవారం ఆవిష్కరించారు. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సింగాడే పాండు, గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధి సురేశ్ పటేల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నంది అవార్డులు



నంది అవార్డులు అందుకున్న విద్యార్థులు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు నాట్య ప్రదర్శనలో ఉత్తమప్రతిభ కనబర్చి నంది అవార్డులు కైవసం చేసుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కీర్తి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన కూచిపూడి నాట్య ప్రదర్శనలో విద్యార్థులు శాలిని, శ్రీహిత, నిహాస్వి, భవ్యశ్రీ, నమ్రత, మనస్విని, సాహితి, మితిలాదేవి, సుదీక్ష, భువనేశ్వరి, మనస్విని తమ నృత్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థినులకు కూచిపూడి నాట్యంలో శిక్షణనిచ్చిన పరమేశ్వర నృత్య కళానిలయం నాట్య గురువు శిరీషకు నటరాజ పురస్కారం లభించింది.

రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

వర్ని: సిద్ధాపూర్ రిజర్వాయర్ పనుల్లో నాణ్యత పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. మండలంలోని సిద్ధాపూర్ అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న రిజర్వాయర్ పనులను ఎమ్మెల్యే మంగళవారం పరిశీలించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రిజర్వాయర్ ద్వారా సాగునీరందించేందుకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

నేతాజీకి నివాళులు



బోధన్ మండలం కల్దుర్కిలో నివాళులర్పిస్తున్న జనని యూత్ సొసైటీ సభ్యులు

సాక్షి నెట్‌వర్క్ : స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థి సంఘాలు, కులసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు చంద్రబోస్ సేవలను స్మరించుకున్నారు.



మామిడిపల్లిలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో..



వర్నిలో నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు



నందిపేట మండల కేంద్రంలో..

విద్యార్థులకు వైద్య పరీక్షలు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ పాఠశాల విద్యార్థులకు సీబీఎస్‌ఈ విధానాలకు అనుగుణంగా మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన కంటి వైద్య నిపుణుడు డాక్టర్ నరేశ్, దంత వైద్య నిపుణుడు అనిల్ పడాల్, ఈఎన్‌టీ వైద్యుడు చైతన్య విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గుంటూరు కారం (తెలుగు) - 9.40 సైంధవ్(తెలుగు)- 1.00 7.05 10.05 హనుమాన్ (తెలుగు) 4.00
స్క్రీన్-2 –	హనుమాన్ (తెలుగు)- 9.00 గుంటూరుకారం 12.20, 3.40, 7.00, 10.20
స్క్రీన్-3 –	హనుమాన్ (తెలుగు)- 9.10, 12.30, 3.50, 7.25, నా సామిరంగ (తెలుగు) 10.45
స్క్రీన్-4 –	నా సామిరంగ (తెలుగు)- 10.20, 1.30, 4.40, 7.50 హనుమాన్ (తెలుగు) - 11.00

సంక్షిప్తం

రూ.2లక్షల ఎల్‌వోసీ అందజేత

బాల్కొండ: మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన సేని లక్ష్మి చికిత్స కోసం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రూ.2లక్షల ఎల్‌వోసీని హైదరాబాద్‌లోని నిమ్స్‌లో అందజేశారు. లక్ష్మి కుటుంబ సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

భగవద్గీత పారాయణం అవశ్యం

నవీపేట : భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ అవశ్యమని ఇస్కాన్ నిజామాబాద్ ప్రతినిధి రామానంద గౌర హితబోధ చేశారు. మండలంలోని తడగామ్ కాలనీ హనుమాన్ మందిరం ఆవరణలో ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇస్కాన్ ప్రతినిధులు సునీల్ ప్రభు, అల్లి ప్రవీణ్, లోకేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

రుద్రూర్: మండల కేంద్రానికి చెందినవారితోపాటు మండలంలోని అక్బర్‌నగర్‌కు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. రాజీనామా చేసిన వారిలో ఉమ్మడి వర్ని మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అల్లావుద్దీన్, మండల సోషల్ మీడియా కన్వీనర్ లాల్ మొహ్మద్, సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు తీగుల్ల రాజావరప్రసాద్, నాయకులు సయ్యద్ ముల్తాని, మహ్మద్ ఇమ్రాన్, మైనారిటీ సెల్ నాయకులు మహ్మద్ ఇక్రం, షేక్ హాజీ, మహ్మద్‌యూనుస్, సయ్యద్ సాధిక్ ఉన్నారు.

ఆరు గ్యారంటీలు అర్హులకు అందాలి

రుద్రూర్: ఆరు గ్యారంటీ పథకాలు అర్హులకు అందాలని బ్లాక్ కాంగ్రెస్ (వర్ని, కోటగిరి, రుద్రూర్, మోస్రా, చందూర్) అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్ అన్నారు. రుద్రూర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేద్దామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట అరుణ్, పార్వతి ప్రవీణ్, అక్బర్‌నగర్ నగేశ్, రాంబాబు, రాజాగౌడ్, నిస్సార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ.. ఎంఆె నరేందర్ సహకారంతో 60 జతల బూట్లను అందజేశారు. హెచ్‌ఎం నరేందర్, కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, రోటరీ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌పవార్, సభ్యులు రాస ఆనంద్, శశిధర్, అశ్వక్, విద్యార్థులు, పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతపై అవగాహన

కమ్మర్‌పల్లి: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సరిత, శోభ, ఉపాధ్యాయులు గోదావరి, మాధురి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో క్రీడలు

వర్ని (మోస్రా): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గోవూరు పాఠశాలలో విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. విజేతలకు 26వ తేదీన బహుమతులు అందజేస్తామని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నన్నే సాబ్ తెలిపారు. ఉపాధ్యాయులు పద్మ, రాజకళా, సుభాంగి, వాసవి పాల్గొన్నారు.